# ‘వాలంటీరు’కు దరఖాస్తు ఇలా

- నేటి నుంచి అందుబాటులోకి వెబ్‌సైట్

ఈనాడు, అమరావతి: గ్రామాల్లో ప్రతి 50 కుటుంబాలకో వాలంటీర్ నియామకానికి అర్హులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవడానికి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ఏర్పాట్లు చేసింది. సోమవారం నుంచి gramavolunteer.ap.gov.in వెబ్‌సైట్ అందుబాటులోకి రానుంది.




## వెబ్‌సైట్‌లో దరఖాస్తు ఎలా నింపాలంటే..

### ఒకటో దశ: ధ్రువీకరణ

- ప్రాంతం, విద్యార్హత, పుట్టిన తేదీ ఆప్షన్లు సెలెక్ట్ చేసి 'చెక్' బటన్ క్లిక్ చేయాలి.

### రెండో దశ: అభ్యర్థి ప్రామాణీకం

- ఆధార్ నంబరు నమోదుచేసి 'సెండ్ ఓటీపీ' బటన్‌పై క్లిక్ చేయాలి. ఆధార్‌కు లింక్‌అయిన మొబైల్ నంబరుకు ఓటీపీ వస్తుంది.
- ఆ నంబరు నమోదు చేసి 'వెరిఫై ఓటీపీ' బటన్ క్లిక్ చేయాలి.
- ఆధార్ లేకుంటే మొబైల్ నంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకొని 'ఆధార్ నాట్ ఎవైలేబుల్' బటన్ క్లిక్ చేయాలి. మరోసారి మొబైల్ నంబరు నమోదు చేసి 'సెండ్ ఓటీపీ' బటన్ క్లిక్ చేస్తే మొబైల్‌కి నంబరు వస్తుంది. దీన్ని నమోదు చేసి 'వెరిఫై ఓటీపీ' బటన్ క్లిక్ చేయాలి.

### మూడో దశ: వ్యక్తిగత సమాచారం

- అభ్యర్థి పేరు, లింగం, తండ్రి పేరు, పుట్టిన తేదీ ఎంపిక చేసుకొని 'వెరిఫై ఆధార్' బటన్‌పై క్లిక్ చేయాలి. తరువాత దశలో ఫొటోను అప్‌లోడ్ చేసి బటన్‌పై క్లిక్ చేయాలి.
- చిరునామా నమోదు చేసి నివాస నిర్ధరణకు ఓటర్, రేషన్ కార్డు పీడీఎఫ్ ఫైల్‌ని అప్‌లోడ్ చేసి 'ఎడిట్' బటన్ క్లిక్ చేయాలి.
- తరువాత క్రమంలో మొబైల్ నంబరు నమోదు చేసి 'సెండ్ ఓటీపీ' బటన్ క్లిక్ చేయడంతో మొబైల్‌కి ఓటీపీ నంబరు వస్తుంది. దీన్ని నమోదు చేసి 'వెరిఫై ఓటీపీ' బటన్ క్లిక్ చేయాలి.

### నాలుగో దశ: విద్యార్హత

- ఇంటర్మీడియట్ బోర్డు, విశ్వవిద్యాలయం, రిజిస్ట్రేషన్ నంబరు, ఉత్తీర్ణత గ్రేడ్, ఉత్తీర్ణులైన ఏడాది, వచ్చిన మార్కులు (శాతం), ఎడ్యుకేషన్ సర్టిఫికెట్‌ను అప్‌లోడ్ చేసి 'గో అండ్ కంటిన్యూ' బటన్ క్లిక్ చేయాలి.
- గ్రామీణ ప్రాంతాలకు ఎస్ఎస్‌సీ, ఇంటర్, పట్టణ ప్రాంతాలకు ఎస్ఎస్‌సీ, డిగ్రీ, గిరిజన ప్రాంతాలకు ఎస్ఎస్‌సీ సర్టిఫికెట్లు జత చేయాలి.

### అయిదో దశ: సామాజిక వివరాలు

- ఓసీ వర్గానికి చెందిన వారైతే రేడియో బటన్ 'యస్' ఎంపిక చేయాలి. అంగవైకల్యం లేనట్లయితే 'నో' ఎంపిక చేసుకోవాలి. డిక్లరేషన్ సెలెక్ట్ చేసుకొని 'అప్లై' బటన్‌పై క్లిక్ చేయాలి.
- ఓసీ వర్గానికి చెందని వారైతే రేడియో బటన్ 'నో' సెలెక్ట్ చేయాలి. కుల ధ్రువీకరణ పత్రం ఐడీని నమోదు చేసి 'వెరిఫై డీటైల్స్'పై క్లిక్ చేస్తే అభ్యర్థి వివరాలు ప్రదర్శితమవుతాయి. 'చూజ్ ఫైల్' బటన్‌పై క్లిక్‌చేసి సర్టిఫికెట్‌ను ఎంపికచేసుకొని 'అప్‌లోడ్' బటన్‌క్లిక్ చేయాలి.
- అంగ వైకల్యం కలిగి ఉంటే రేడియో బటన్ 'యస్' ఎంపిక చేసుకోవాలి. వైకల్యం రకం, ధ్రువీకరణ ఐడీని నమోదు చేసి 'చూజ్ ఫైల్' బటన్‌పై క్లిక్ చేసి సర్టిఫికెట్‌ని ఎంపిక చేసి 'అప్‌లోడ్' బటన్‌పై క్లిక్ చేయాలి.
- అన్ని వివరాలూ పూర్తి చేశాక 'అప్లై' బటన్ క్లిక్ చేస్తే దరఖాస్తు విజయవంతమై ఐడీ నంబరు వస్తుంది.

### ఏ జిల్లాలో ఎందరు వాలంటీర్లు

| జిల్లా | వాలంటీర్ల సంఖ్య |
|---|---|
| శ్రీకాకుళం | 11,824 |
| విజయనగరం | 10,012 |
| విశాఖపట్నం | 12,272 |
| తూర్పు గోదావరి | 21,600 |
| పశ్చిమ గోదావరి | 17,881 |
| కృష్ణా | 14,000 |
| గుంటూరు | 17,550 |
| ప్రకాశం | 14,106 |
| నెల్లూరు | 10,000 |
| చిత్తూరు | 15,824 |
| కడప | 9,322 |
| కర్నూలు | 16,000 |
| అనంతపురం | 14,007 |
| **మొత్తం** | **1,84,498** |

★ జులై 5 వరకు దరఖాస్తులు స్వీకరిస్తారు. 11 నుంచి 25వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.